On top of the world
అర్థం తెలుసా?

MODERN ENGLISH USAGE

సంతోషంగా, ఆనందంగా ఉన్న పరిస్థితిని ఆంగ్లంలో ఎన్ని రకాలుగానైనా తెలుపవచ్చు. మరి అత్యంత సంతోషంగా ఉన్న స్థితిని ఎలా చెప్పాలి? దాన్ని సమర్థంగా చెప్పే వ్యక్తీకరణ ఒకటి ఉంది. ఉదాహరణల సాయంతో దాన్ని నేర్చుకుందాం!

ఎం. సురేశన్

Govind: Have you met our old class mate Saran? He has been in town for the past two days (మన సహాధ్యాయి శరణ్‌ను కలుసుకున్నావా? గత రెండు రోజులుగా అతను ఊళ్లోనే ఉన్నాడు).

Phaneendra: Yea, I did. He is the same old Saran. No change in him at all, in spite of his being a big cheese (కలుసుకున్నాను. అతను పాత శరణ్‌లాగే ఉన్నాడు. ఇప్పుడతను చాలా ముఖ్యమైన వ్యక్తి అయినా, అతనిలో మార్పేమీ లేదు).

Govind: That is true. He is quite modest. Of course he is on the top of the world because he is now a VIP (అది నిజమే అతను నిగర్వి. అతనిప్పుడు ముఖ్యమైన వ్యక్తిఅవడం వల్ల చాలా సంతోషంగా ఉన్నాడు).

Phaneendra: His brother, however, is on the knife edge. His business is not doing well. Saran is in town specially to help his brother get out of the straits in his business (అతని తమ్ముడు ఇప్పుడు చాలా క్లిష్టపరిస్థితిలో ఉన్నాడు. అతని వ్యాపారంఏమీ బాలేదు. శరణ్ ఇప్పుడు తన తమ్ముడిని క్లిష్టపరిస్థితిలో నుంచి బయట పడేందుకే వచ్చాడిక్కడికి).

Govind: Yea. His brother takes too many risks. Last month he escaped from a trying situation by the skin of his teeth. He was very lucky (అవును.అతని తమ్ముడు మరీ ప్రమాదకరమైనపరిస్థితులు తెచ్చుకుంటాడు. క్రితం నెల చాలా ప్రమాదకర పరిస్థితి నుంచి త్రుటిలో తప్పించుకున్నాడు. అదృష్టవంతుడు).

Phaneendra: I am sure Saran will help him get out of the difficult situation. He can use his influence to help his brother (ఈ విపత్కర పరిస్థితి నుంచి తన తమ్ముడు గట్టెక్కడానికి శరణ్ అతనికి సాయం చేస్తాడనుకుంటా. తన పలుకుబడిని ఉపయోగించి తమ్ముడికి సాయం చేస్తాడనుకుంటా).

Govind: They are ideal brothers and help one another in times of difficulty (వాళ్లు ఆదర్శ సోదరులు, కష్టసమయాల్లో ఒకరినొకరు ఆదుకుంటారు).

Phaneendra: That is their good quality (అది వాళ్ల మంచి గుణం).

Now look at the following from the conversation above:

1. A big cheese = An important person (చాలా ముఖ్యమైన వ్యక్తి)

a) Basha: Have you met our class mate Ravindra recently? He occupies an important position in the government (మన సహాధ్యాయి రవీంద్రను కలుసుకున్నావా? ప్రభుత్వంలో అతనికి ప్రముఖమైన స్థితి ఉంది).

Azad: I know that. He is now a big cheese and not easily approachable (నాకు తెలుసది. అయితే ఇప్పుడతను చాలా ప్రముఖ వ్యక్తి. అంత సులభంగా అతన్ని మనం సమీపించలేం).

b) Pandu: Our friend Syam has lost his position, with the fall of his party from power (మన స్నేహితుడు శ్యామ్ పెద్ద పదవిని కోల్పోయాడు, వాళ్ల ప్రభుత్వం అధికారం నుంచి పడిపోవడంతో).

Dasarath: So he is no longer a big cheese then. These things happen you know (అయితే ఇప్పుడతను అంత ప్రముఖ వ్యక్తి కాదన్నమాట. ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి.

2. On top of the world = Extremely happy (చాలా ఆనందంతో ఉండటం).

a) Sheriff: Our friend Narendra has got an important position in the company. He is on the board of directors (మన మిత్రుడు నరేంద్ర సంస్థలో ముఖ్యమైన స్థానంలో ఉన్నాడు. అతనిప్పుడు కంపెనీ డైరెక్టర్లలో ఒకడు).

Sasank: Then he must be on top of the world. He has been waiting for the post for a long time (అయితే అతను చాలా సంతోషంగా ఉండి ఉండాలన్నమాట. ఆ పదవి కోసం చాలాకాలంగా వేచిచూస్తున్నాడు).

b) Vinod: Jayanth has lost his position and is now back in town (జయంత్ తన ఉద్యోగాన్ని పోగొట్టుకున్నాడు, ఊళ్లోనే ఉన్నాడు).

Sagar: Yea. I met him yesterday. He feels no longer on the top of the world, having lost his importance (అవును. నేను నిన్న కలుసుకున్నాను. తన ప్రాముఖ్యం కోల్పోవడంతో అసలు సంతోషంగా లేడు).

3. On the knife edge = in a critical / difficult situation (చాలా విపత్కర/ క్లిష్ట పరిస్థితిలో ఉండటం)

Sudheer: My position is very bad now. I don't know how to get out of it (నా పరిస్థితి ఇప్పుడు చాలా చెడ్డగా ఉంది. దాన్నుంచి ఎలా బయటపడాలో తెలీడం లేదు).

Sridhar: Wherever there is a problem, there is always a solution. Think clearly and you will no longer be on the knife edge (సమస్య ఉన్నచోట దానికి పరిష్కారం తప్పక ఉంటుంది. స్పష్టంగా ఆలోచించు, నువ్వా క్లిష్ట పరిస్థితి నుంచి బయట పడవచ్చు).

పట్టాలు, పరిజ్ఞానం కంటే నిర్వహణ నైపుణ్యాలకే కొన్ని సంస్థలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇప్పటికిప్పుడు మేనేజ్‌మెంట్ స్కిల్స్ ఎలా పెంచుకోవాలి, ఎంతో వ్యయంతో కూడుకున్న వ్యవహారమని ఆవేదన చెందాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో ఎన్నో ప్రముఖ సంస్థలు తక్కువ ఖర్చుతో, స్వల్ప సమయానికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందిస్తున్నాయి. అందుకే అభ్యర్థులు మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోడానికి ఈ ఆన్‌లైన్ వేదికలను ఆశ్రయించవచ్చు.

నేర్చుకుందాం నిర్వహణ నైపుణ్యాలు!

➥ ఆన్‌లైన్‌లో మేనేజ్‌మెంట్ కోర్సులు

➥ సమయం, ఖర్చు రెండూ తక్కువే

మేనేజ్‌మెంట్ విద్యను కెరియర్‌గా ఎంచుకుంటున్న విద్యార్థులు, నిపుణుల సంఖ్య బాగా పెరుగుతోంది. గ్రాడ్యుయేట్లూ, వివిధ రంగాల్లో అనుభవజ్ఞులైన నిపుణులు కూడా ఎంబీఏలోని మూడు మేజర్ మేనేజ్‌మెంట్ అంశాలైన ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్, మార్కెటింగ్‌ల్లో ఏదో ఒకదానిలో నైపుణ్యాన్ని సాధించాలనుకుంటున్నారు. అందుకు మేనేజ్‌మెంట్ విద్యను ఎంచుకుంటున్నారు.

కానీ మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్ కావడానికి నిజంగా ఎంబీఏ అర్హత అవసరమేనా? అది తప్పనిసరేమీ కాదు. నిశితంగా పరిశీలిస్తే ఎంబీఏ చేయడానికి మనకు రెండు ప్రధాన కారణాలు కనిపిస్తాయి. మొదటిది- ఇదివరకే సంబంధిత రంగంలో పనిచేస్తూ, నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలనుకోవటం, రెండోది- కెరియర్ మార్చుకోవాలనుకోవటం (ఇంజినీర్లు ఎక్కువగా మేనేజ్‌మెంట్ దారిలో పయనిస్తున్నారు). కానీ ఎంబీఏ అంటే ఖర్చుతో కూడుకున్నది. సమయమూ తీసుకుంటుంది. ఇక్కడ రెండో ఆప్షన్ ఉంది. ఎక్కువ ఖర్చు లేకుండా, సమయం వృథా కాకుండానే పరిజ్ఞానం, కోరుకున్న నైపుణ్యాలను చేజిక్కించుకోవచ్చు.

ఆ అవకాశాన్ని కొన్ని ఆన్‌లైన్ శిక్షణలు అందిస్తున్నాయి! 4 వారాల నుంచి 6 వారాల వ్యవధి ఉండే స్వల్పకాలిక కోర్సులుగా ఇవి అందుబాటులో ఉన్నాయి.

నేటి డిజిటల్ యుగంలో మన చిన్న చిన్న సమస్యలు, సందేహాల పరిష్కారానికి కూడా ఆన్‌లైన్‌ను సంప్రదిస్తుంటాం. అలాంటిది కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఎందుకు ప్రయత్నించకూడదు? మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను పొందడానికి మనకు ఎన్నో ఆన్‌లైన్ శిక్షణ సంస్థలు అందుబాటులో ఉన్నాయి. బాగా గిరాకీ ఉండి, సంస్థలు అభ్యర్థుల నుంచి ఆశిస్తున్న అంశాలనే ఆన్‌లైన్‌లో చక్కగా నేర్చుకోవచ్చు.

ఎన్నో సబ్జెక్టులు.. మరెంతో శిక్షణ

ప్రముఖ సంస్థలెన్నో ఈ కోర్సులను అందిస్తున్నాయి.
trainings.internshala.com coursera, khan academy, edX, internshala వాటిలో కొన్ని.

ఇంటర్న్‌శాల శిక్షణ: విద్యార్థులకు అందుబాటులో ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వటం దీని లక్ష్యం. విద్యార్థుల కెరియర్‌కు తోడ్పడేలా థియరీ, ప్రాక్టికల్ సమ్మేళనంగా, లోతైన పరిజ్ఞానం అందించేలా శిక్షణ కార్యక్రమాలను రూపొందించారు.

కోర్స్‌ఎరా: ప్రతికోర్సులో రికార్డ్ చేసిన వీడియో లెక్చర్లు, ఆటో గ్రేడెడ్, పీర్ రివ్యూడ్ అసైన్‌మెంట్లు, కమ్యూనిటీ చర్చల ఫోరమ్స్ ఉంటాయి. కోర్సు పూర్తిచేస్తే ఎలక్ట్రానిక్ కోర్స్ సర్టిఫికెట్ లభిస్తుంది.

ఖాన్ అకాడమీ: దీనిలో ప్రాక్టీస్ ఎక్సర్‌సైజులు, ఇన్‌స్ట్రక్షనల్ వీడియోలు ఉంటాయి. విద్యార్థుల అభ్యాసానికి సహాయపడే లెర్నింగ్ డాష్ బోర్డు ఉంటుంది. మ్యాథ్స్, సైన్స్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ మొదలైన ఎన్నో సబ్జెక్టుల్లో కోర్సులు అందిస్తున్నారు.

ఎడెక్స్: 2012లో హార్వర్డ్ యూనివర్సిటీ, ఎంఐటీలు స్థాపించిన ఎడెక్స్ ఆన్‌లైన్ లెర్నింగ్ వేదికగా ప్రాచుర్యం పొందింది. వివిధ యూనివర్సిటీల, విద్యాసంస్థలకు సంబంధించిన వివిధ కోర్సులను అందిస్తోంది.

బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్

సర్వేష్ అగర్వాల్
సీఈఓ, ఇంటర్న్‌శాల

మంచి భావవ్యక్తీకరణ (కమ్యూనికేషన్ స్కిల్స్) నైపుణ్యాలుంటే కార్పొరేట్ ప్రపంచంలో ముందంజలో ఉన్నట్లే. చక్కటి బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్ అంటే ఆంగ్లభాషా నైపుణ్యం (రాత, మాట్లాడే నైపుణ్యాలు), ఇంటర్‌పర్సనల్ స్కిల్స్‌ను కలిగి ఉండటం. ఇది ఉద్యోగసాధనలోనే కాదు (మంచి రెజ్యూమే, కవర్ లెటర్‌ను రూపొందించడం, మీ అభిప్రాయాన్ని ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్‌ల్లో తెలియజేసే అవకాశం ఉంటుంది) పనిచేసే చోట మంచి భావవ్యక్తీకరణకూ సాయపడుతుంది. బిజినెస్ ఈ-మెయిళ్లను రాయడం, ప్రెజెంటేషన్ల రూపకల్పన, భాగస్వాములు, క్లయింట్లతో వెర్బల్ కమ్యూనికేషన్ మొదలైనవన్నీ దీనిలోని భాగమే. తద్వారా కెరియర్ పురోగతినీ సాధించవచ్చు.

ఎంఎస్ ఎక్సెల్

మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్‌గా విజయం సాధించడానికి కావాల్సిన నైపుణ్యాల్లో ఎంఎస్ ఎక్సెల్ పరిజ్ఞానమూ ఒకటి. ఇప్పుడు దాదాపుగా ప్రతి ఒక్కరికీ దీనికి సంబంధించిన అవగాహన ఉంది. అయితే ప్రాథమిక పరిజ్ఞానం ఇక్కడ సరిపోదు. సమాచార నిర్వహణకు, ఆలోచన రూపకల్పనకు, చివరకు వ్యాపార నిర్ణయాలకు కూడా ఎంఎస్ ఎక్సెల్‌లో అడ్వాన్స్‌డ్ పరిజ్ఞానం అవసరమవుతుంది.

డిజిటల్ మార్కెటింగ్

మీకు ఏ కొత్త వస్తువు గురించైనా తెలిసిందంటే... అది మార్కెటింగ్ కారణంగా అయినా, మేనేజ్‌మెంట్ కెరియర్ నైపుణ్యాలను ఉపయోగించడం ద్వారా అయినా జరిగివుండాలి. డిజిటల్ మార్కెటింగ్ చాలా విస్తృతమైన విభాగం. దీనిలో ఈ-మెయిల్ మార్కెటింగ్, వెబ్ అనలిటిక్స్, సోషల్ మీడియా మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, బ్లాగ్ క్రియేషన్, వీడియో, మొబైల్ మార్కెటింగ్ వంటి వివిధ విభాగాలుంటాయి.

డేటా అనలిటిక్స్

తోటివారికి గట్టి పోటీ ఇవ్వాలంటే మీకు బిజినెస్, మార్కెట్ అనలిటిక్స్‌పై పరిజ్ఞానం తప్పనిసరి. బిజినెస్, మార్కెట్ నిర్వహణ, అంతర్దృష్టిని అంచనా వేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం వంటి అంశాలను అంచనా వేయడం, విశ్లేషించడం దీనిలోని భాగం. ఎక్సెల్, స్టాటిస్టిక్స్, మోడలింగ్ (రిగ్రెషన్, డేటా మానిప్యులేషన్, బిజినెస్ మోడలింగ్) మొదలైనవి డేటా అనలిటిక్స్‌లో నేర్చుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు.

బేసిక్ ట్రేడింగ్, ఇన్వెస్టింగ్ స్కిల్స్

మేనేజ్‌మెంట్‌లోని ఫైనాన్షియల్ విభాగంపై ఆసక్తి ఉంటే.. మీ సామర్థ్యాలను అంచనా వేసుకోవడానికి ట్రేడింగ్, పెట్టుబడిలో బిగినర్స్ శిక్షణ తీసుకోవడం మేలు. ఈ శిక్షణ స్టాక్‌లు, స్టాక్ ఎక్ఛ్సేంజి, స్టాక్ మార్కెట్లు, ఫైనాన్షియల్ రేషియోస్, టెక్నికల్ అనాలిసిస్ మొదలైనవాటిపై పరిజ్ఞానాన్ని అందజేస్తుంది.

ఈ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను ఆన్‌లైన్‌లో నేర్చుకోవడం ద్వారా సమయం ఆదా అవటంతోపాటు ఆర్థికంగా కూడా ఆదా చేసినట్టవుతుంది. మేనేజ్‌మెంట్ డిగ్రీ కోసం దీర్ఘకాలం చదవడం కంటే నేరుగా ఇంటర్న్‌షిప్‌కు వెళ్లడం లేదా ఉద్యోగంలోకి ప్రవేశించడం ద్వారా మీ తోటివారికంటే పైచేయి సాధించవచ్చు. తద్వారా వారి కంటే ముందుగా మేనేజ్‌మెంట్ కెరియర్‌ను ప్రారంభించవచ్చు కూడా. ఈ శిక్షణ కార్యక్రమాలు లైవ్ ప్రాబ్లమ్స్‌పై పనిచేసే అవకాశాన్ని కల్పిస్తాయి. పుస్తక జ్ఞానం కంటే ప్రాక్టికల్ పరిజ్ఞానం మేలని వేరే చెప్పాల్సిన అవసరం లేదు కదా!

లైబ్రరీ

కాంపిటీటివ్ ఎగ్జామ్స్, అకడమిక్, ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఇటీవల మార్కెట్‌లోకి విడుదలైన పుస్తకాల వివరాలు.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ
పేజీలు: 283, రూ. 250
ప్రచురణ: కొల్లభనేని పబ్లికేషన్స్

I) టీఎస్‌పీఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ - పేపర్-1, జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్; పేజీలు: 880, ధర: రూ. 499
2) జీఎస్ అండ్ జీఏ పేపర్-I, టాప్ 18 మోడల్ పేపర్స్: పేజీలు: 152, ధర: రూ. 119
3) పేపర్-2, విద్య: పేజీలు: 464, ధర: రూ. 299
ప్రచురణ: విజేత కాంపిటీషన్స్



I) ఆర్ఆర్‌బీ గ్రూప్-డి స్టడీ మెటీరియల్
పేజీలు: 136, రూ. 75
2) ఆర్ఆర్‌బీ గ్రూప్-డి టాప్ 10 మోడల్ పేపర్స్ (తెలుగు మీడియం) పేజీలు: 104, రూ. 60
3) ఆర్ఆర్‌బీ గ్రూప్-డి జనరల్ సైన్స్
పేజీలు: 80; రూ. 48.
ప్రచురణ: ఉద్యోగ సోపానం

హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఎమ్మెస్సీ

బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తిచేసుకున్న, ప్రస్తుతం ఆఖరి సంవత్సరం కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెస్సీ హాస్పిటాలిటీ అడ్మినిస్ట్రేషన్ కోర్సును ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్ఎం) సంస్థలు అందిస్తున్నాయి. హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో అనుభవం ఉన్నవారు నేరుగా, ప్రస్తుత విద్యార్థులైతే పరీక్ష ద్వారా పీజీ కోర్సులోకి చేరిపోవచ్చు. ఆతిథ్య రంగంలో మరింత నైపుణ్యాన్ని పొంది, నిపుణులుగా రాణించాలని కోరుకునేవారికి, హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో ఫ్యాకల్టీగా సేవలందించాలనుకునేవారికి ఈ కోర్సు ఉపయోగపడుతుంది. కోర్సును నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ (ఎన్‌సీహెచ్ఎంసీటీ), ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) సంయుక్తంగా రూపొందించాయి. ఐహెచ్ఎం-నోయిడా, న్యూదిల్లీ, బెంగళూరు, చెన్నై, లఖ్‌నవూ, కోల్‌కతా క్యాంపస్‌ల్లో ఎమ్మెస్సీ హాస్పిటాలిటీ అడ్మినిస్ట్రేషన్ కోర్సు బోధిస్తున్నారు.

అర్హత: బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తిచేసినవాళ్లు, ప్రస్తుతం ఆఖరు సంవత్సరం కోర్సు చదువుతున్నవారు ఎమ్మెస్సీ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆతిథ్య రంగంలో అనుభవం ఉన్నవారికి నేరుగా ప్రవేశం కల్పిస్తారు. బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు అనంతరం రెండేళ్లు ఆపైన కనీసం మూడు నక్షత్రాల హోటల్‌లో పని అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకుని పరీక్ష అవసరం లేకుండా ప్రవేశం పొందవచ్చు.

పరీక్ష ఇలా.. పంద మార్కులకు నిర్వహించే ఈ పరీక్షలో బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుకు సంబంధించి 80 ప్రశ్నలు వస్తాయి. వీటితోపాటు న్యూమరికల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ నుంచి 20 ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. తప్పుగా గుర్తించిన సమాధానానికి పావు మార్కు చొప్పున తగ్గిస్తారు. పరీక్ష వ్యవధి 2 గంటలు.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ: ఏప్రిల్ 25 **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.900. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.450 **పరీక్ష తేదీ:** మే 19 (ఉదయం 10 నుంచి 12 వరకు)
వెబ్‌సైట్లు: www.thims.gov.in, www.nchm.nic.in

స్టాటిస్టిక్స్‌లో పీజీ

➤ బీఎస్‌సీ (మేథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్) పూర్తిచేశాను. తరువాత ఎంఎస్‌సీ స్టాటిస్టిక్స్ చేద్దామనుకుంటున్నా. నాకున్న ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగావకాశాలూ, ఎంపిక ప్రక్రియనూ తెలపండి.
- సందీప్, మహబూబ్‌నగర్

జ: ప్రస్తుత సాంకేతిక, డేటా విప్లవంతో స్టాటిస్టిక్స్‌లో పీజీ చేసినవారికి స్టాటిస్టీషియన్, స్టాటిస్టికల్ ఆఫీసర్, రిసెర్చ్ అసిస్టెంట్, యూపీఎస్‌సీ వారు నిర్వహించే ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్‌లో ఆఫీసర్, డిగ్రీ లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (యూనివర్సిటీల్లో) వంటి ప్రభుత్వ ఉద్యోగావకాశాలు ఉన్నాయి.

ప్రైవేటు రంగంలో డేటా సైంటిస్ట్, డేటా అనలిస్ట్, రిసెర్చ్ అనలిస్ట్, లెక్చరర్, స్టాటిస్టిక్స్, ట్రైనర్ వంటి అవకాశాలు ఉన్నాయి. అనలిటిక్స్ రంగంలో ఆసక్తి ఉన్నవారు ఆర్ ప్రోగ్రామింగ్, ప్రైథాన్, మెషిన్ లెర్నింగ్ వంటి అదనపు కోర్సులను నేర్చుకోవడం ద్వారా మంచి ఉద్యోగంతోపాటు మంచి వేతనాన్నీ పొందగలరు.

ఫొటోగ్రఫీలో భవిత ఎలా?

➤ ఇంటర్ (బైపీసీ) రెండో సంవత్సరం చదువుతున్నాను. ఫొటోగ్రఫీ అంటే ఆసక్తి. దీనిలో కెరియర్ నిర్మించుకోవాలనుంది. ప్రవేశపరీక్షలు, అందించే కళాశాలలేవి? భవిష్యత్తు ఎలా ఉంటుంది?
- దిషిత, విశాఖపట్నం

జ: వెయ్యి పదాలకంటే ఒక చిత్రం ఎక్కువ మాట్లాడుతుంది. ఫొటోగ్రఫీలో ఆసక్తి ఉన్నవారు వైవిధ్యంగా చిత్రాన్ని చూడగల నేర్పు, సృజనాత్మకత, వృత్తిపట్ల అంకిత భావం కలిగివుండాలి. ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పుణె, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ ఆర్ట్- కోల్‌కతా, కాలేజ్ ఆఫ్ ఆర్ట్- దిల్లీ, ఉస్మానియా యూనివర్సిటీ- హైదరాబాద్ వారు మూడేళ్ల బ్యాచిలర్ ఇన్ ఫైన్‌ఆర్ట్స్ (ఫొటోగ్రఫీ), బ్యాచిలర్ (ఫొటోగ్రఫీ) కోర్సులను అందిస్తున్నారు.

తమ సొంత ప్రవేశపరీక్షల ద్వారా ఈ కోర్సుల్లోకి ప్రవేశాన్ని కల్పిస్తున్నారు. 10+2 చదివినవారు అర్హులు. ఫొటోగ్రఫీ చేసినవారికి ఫ్యాషన్, టీవీ, సినిమా, ప్రొఫెషనల్ ఫొటోగ్రఫీ రంగాల్లో మంచి ఉపాధి, ఉద్యోగావకాశాలు ఉన్నాయి.

ఇస్రోలో చేరాలంటే...

➤ తొమ్మిదో తరగతి చదువుతున్నాను. స్పేస్‌పై ఆసక్తి. ఇస్రోలో చేరాలనుంది. పై చదువుల్లో ఏ గ్రూపులను ఎంచుకోవాలి? వేటిని చదివితే నా లక్ష్యాన్ని చేరుకోగలను? - వంశీతేజ

జ: స్పేస్ సైన్స్‌పై ఆసక్తి, ఇస్రోలో చేరాలనే కోరిక ఉన్న ఔత్సాహికులు/ విద్యార్థులు గణితం, భౌతికశాస్త్రం పట్ల ప్రజ్ఞావంతులై ఉండాలి. అందుకు మీరు ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ ఎంచుకోవడం మంచిది. డిగ్రీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, బీఎస్‌సీ ఫిజికల్ సైన్సెస్, జియో ఫిజిక్స్ వంటి సబ్జెక్టులను ఎంచుకుని వాటిలోనే పైచదువులు ఎంఎస్‌సీ లేదా ఎంటెక్ చేయడం ద్వారా స్పేస్ సైన్సెస్/ ఇస్రో వంటి సంస్థల్లో టెక్నికల్ ఉద్యోగాలను పొందవచ్చు.

ఇస్రోలో నాన్ టెక్నికల్ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ చేసినవారు అర్హులు. కాబట్టి మీరు టెక్నికల్/ నాన్ టెక్నికల్ రంగాల్లో వేటిలో ఉద్యోగాలను పొందాలనుకుంటున్నారో నిర్ణయించుకుని ముందుకు అడుగు వేయండి.

- ప్రొ. బి. రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

హంసరాజ్ కాలేజ్, యూనివర్సిటీ ఆఫ్ దిల్లీ
పోస్టులు: నాన్ టీచింగ్ పోస్టులు **ఖాళీలు:** 42 **అర్హత, వయసు:** నిబంధనల ప్రకారం. **ఎంపిక:** రాతపరీక్ష, స్కిల్ టెస్ట్/ ప్రాక్టికల్ టెస్ట్ ద్వారా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ **చివరితేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్ (24 ఫిబ్రవరి -మార్చి 2)లో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 2 వారాల్లోపు.
వెబ్‌సైట్: http://hansrajcollege.ac.in/

మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్-ఏఎస్‌సీ యూనిట్స్ ఆఫ్ 16 కార్ప్స్
పోస్టులు: ఇండస్ట్రియల్ మజ్దూర్ తదితరాలు **ఖాళీలు:** 23 **అర్హత:** పదోతరగతి, డ్రైవింగ్ లైసెన్స్, నిర్దేశించిన శారీరక ప్రమాణాలు. **వయసు:** 18-25 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** రాతపరీక్ష, ఫిజికల్ ఎండ్యూరన్స్ టెస్ట్/ ప్రాక్టికల్ ట్రేడ్ టెస్ట్ ద్వారా. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్ (ఫిబ్రవరి 17-23)లో ప్రకటన వెలువడిన తేదీ నుంచి 30 రోజుల్లోపు. https://indianarmy.nic.in/

ప్రవేశాలు

ఏపీ ఎంసెట్-2018
కోర్సులు: 1) బీఈ/ బీటెక్ 2) బీఎస్సీ (అగ్రికల్చర్)/ బీఎస్సీ (హార్టికల్చర్)/ బీవీఎస్సీ అండ్ ఏహెచ్/ బీఎఫ్‌ఎస్సీ 3) బీఫార్మసీ, ఫార్మాడీ **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత. **ఎంపిక:** ప్రవేశ పరీక్ష (ఎంసెట్) ద్వారా. **ఎంసెట్ తేదీ:** 2018 ఏప్రిల్ 22 నుంచి 26 వరకు. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ **దరఖాస్తు ఫీజు:** రూ.500 **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ:** 28.02.2018 నుంచి 29.03.2018 వరకు (అపరాధ రుసుముతో ఏప్రిల్ 21 వరకు) **వెబ్‌సైట్:** http://sche.ap.gov.in/

తెలంగాణ పీఈసెట్-2018
కోర్సులు: డీపీఈఈడీ, బీపీఈఈడీ **కాల వ్యవధి:** 2 సంవత్సరాలు **అర్హత:** ఇంటర్, డిగ్రీ. **ఎంపిక:** ప్రవేశపరీక్ష (పీఈసెట్) ద్వారా. **పీఈసెట్ తేదీ:** 07.05.2018 నుంచి **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ **దరఖాస్తు ఫీజు:** రూ.800 **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ:** 28.02.2018 నుంచి 10.04.2018 వరకు (అపరాధ రుసుముతో ఏప్రిల్ 30 వరకు)
వెబ్‌సైట్: http://pecet.tsche.ac.in/

ఏఎన్‌యూపీజీసెట్-2018
కోర్సులు: ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకాం, ఎంఈఈడీ, ఎంపీఈడీ, పీజీ డిప్లొమా, సర్టిఫికెట్ తదితరాలు.
అర్హత: ఇంటర్, డిగ్రీ. **రుసుం:** రూ.600 **దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్‌లో 26-02-2018 నుంచి 20-04-2018 వరకు. **పరీక్ష తేదీలు:** మే 5 నుంచి 7 వరకు.
వెబ్‌సైట్: www.anudoa.in

వాక్ - ఇన్స్

డీఆర్‌డీవో - చాందీపూర్ ఐటీఆర్
పోస్టు: టెక్నీషియన్ (డిప్లొమా) అప్రెంటీస్ **ఖాళీలు:** 30
అర్హత: సంబంధిత బ్రాంచుల్లో ఇంజినీరింగ్ డిప్లొమా. **స్టైపెండ్:** నెలకు రూ.3542 **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా. **ఇంటర్వ్యూ తేదీ:** 28.03.2018 **వేదిక:** ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్, చాందీపూర్-756025, బాలాసోర్ (ఒడిశా). https://www.drdo.gov.in

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.